# రెక్కలొచ్చిన రూపాయలు

సాదనాల నారాయణస్వామి

"హోటలుకి ముప్ఫయిఅయిదు. ఇంటద్దె ఆరు, టిఫెనుకి పదిహేను, చాకలివగైరా పది, సాదరు పది, మొత్తం ఓఎనభై రూపాయలుపంపండి"అని ఒక కార్డు వ్రాశా నాన్నగార్కి.

చేతిలో చూస్తే పైసాలేదు. పొద్దున్నే కాఫీకి ఎంతలేదన్నా అరణాలు కావాలి. ఎట్టారా భగవాన్ అని ఆలోచిస్తూ పడుకున్నా, అఫ్‌కోర్సు, రెండురోజులు గడిస్తేచేతినిండాడబ్బే, కాని రేపెలాగడపాలో తెలియడంలేదు. చదువుతున్న ఎకనమిక్సు టెక్స్టుబుక్కు పక్కనపెట్టి రూమ్ మేటు శంకరం దగ్గర ఒక సిగరెట్టు అందుకుని దీపానికి అంటించా ముప్పతిప్పలుపడి.

సాయంకాలం చాకలి బట్టలు తెస్తాడు. మొన్నటిసారికూడా డబ్బు యివ్వకుండా మళ్లీ వచ్చినప్పుడు యిస్తాలే అన్నా ఘరానాగా, రేపో మరి? మనియార్డరు రావడానికి ఎట్లాగైనా రెండురోజులు పడుతుంది. రేపు కాలేజికి పోవడానికి బస్సుఫేరు కూడా లేదు. నడిచిపోవాలి మైలున్నర, వేరే గతిలేదు. అప్పుతీసుకోవాలి. ఎవరిదగ్గరనైనా.

"ఒరే శంకరం! నీ దగ్గరేమైనా డబ్బుందిరా? ఓ రెండు రూపాయలుంటే యిద్దూ, మళ్ళీ రెండు మూడు రోజుల్లో యిచ్చేస్తా మనియార్డరు రాగానే."

"సారీ,బ్రదర్! ఇవ్వాళే మనగాంధీకి ఇచ్చేసు. పది రూపాయలు అప్పు, నా దగ్గరవుంటే ఖర్చు అయిపోతుందని; ప్రస్తుతం నా దగ్గరకూడా అట్టే లేమీలేదు. మహావుంటే రూపాయి. రేపు కాఫీ..."

"సరే, పరవాలేదులే, యింకెక్కడైనా ట్రయ్‌చేస్తాలే."

లాడ్జి అంతా దర్శించా, రెండురూపాయిల కోసరం. మనియార్డర్ ఇంకా రాలేదని ఒకరు, నేనే గోపాలం దగ్గర బదులు తీసుకున్నానని ఒకరు, నా దగ్గర ఏమీ వుంచుకోను కాతా పెట్టి నెలాఖరుకి డబ్బు పే చేసేస్తానని యింకోరు అన్నారు. హుఁ!

చేతిలో సిగరెట్టు అంటుకుంది. పడేశాను. పోయి బెడ్ ఎక్కా, ఛీ! కాఫీ హోటలులో ఖాతా అయినా పెట్టానుగాదే? యిట్లాంటి సమయాల్లో పనికివచ్చేది. మొన్న "బీదలపాట్లు"కి బాల్కనీ యెందుకు తీసుకున్నాను? పైగా శంకరంగాడూ గోపాలము టయిముకి తయ్యార్. బేవార్సుగాళ్ళు, ఇప్పు డడిగితే అప్పుకూడా లేవని పెదవి విరుస్తారు. ఏం చెయ్యాలి రేపు? ఇంటిఅద్దె యివ్వాల్సివుంటుంది. మెస్సు వాడు అడుగుతాడు. నిన్నటికే టికట్సు అయిపోయాయి. మన వూరి శివరావ్ కాబట్టి వూరుకున్నాడు. రేపో మరి? పదకొండు గంటలు కొట్టారు తాలూకా ఆఫీసులో, అబ్బ. ఇంకో ఎనిమిది గంటలు - మళ్ళీ కాఫీ ప్రోబ్లమ్. నిద్రపట్టింది, దాని పుణ్యమా అంటూ; ఏదో చెక్కు వచ్చిందట... క్యాష్‌చేశాను ... సినిమాకి వెళ్ళాం రూమ్ మేటూ నేనూను...హుషార్ గా.. తెల్లవారిపోయింది; మొఖం కడిగి బయల్దేరా హోటలుకి, తినేసిందాకా వుండి డబ్బుయివ్వక పోతే వీలులేదంటాడేమో! పై మీద బుష్‌కోట్ తీసి అక్కడ...అమ్మో! ముందే చెప్పాను. మనీ రేపు వస్తుంది. యిచ్చేస్తానన్నా.

"లేదు మాష్టారూ! ఇట్లా అరువులు పెడ్తే మేం మర్చిపోతాంసార్. పది రూపాయలు ఎడ్వాన్సు పారేసి ఎకవుంట్ ఓపన్ చేసుకోండి" అన్నాడు. కడుపులో ఆత్మారామ్ అరుస్తున్నాడు. రూమ్‌కి వెళ్ళిపోయాను ఆకలివేసింది బాగా, శలవుపెట్టాను కాలేజికి.

"కాలేజికి రావేం? నీకూడా డబ్బు పిచ్చిపట్టిందీ? ఓ రోజు డబ్బు లేకపోతే కాలేజి మానేయటమేనా?" అన్నాడు శంకరం షూస్ తొడుక్కుంటూ; "ఫరవాలేదులే, దయవుంచి యీ లీవ్ లెటర్ ఇచ్చేయి" అన్నా; మధ్యాహ్నం భోజనం ఎట్లా అని హోటల్కువెళ్తే డబ్బు అడుగుతాడేమో? శంకరానికి టాక్సు వెయ్యాలి అనుకున్నా, పన్నెండున్నరకి వచ్చేడు శంకరం.

"బ్రదర్, ఇవ్వాళ నేనుగెస్టునీకు"; "అరే, నా భోజనం అయిపోయిందే"; "ఫరవాలేదులే మళ్లీ నడు హోటలుకి పోదాం" అన్నాను, కుర్చీ లోంచి లేస్తూ లేనినవ్వు తెచ్చుకున్నా.

మధ్యాహ్నం టీ తాగకుండా నిద్రపోయా, రాత్రి భోజనం శంకరం హోటల్లోనే, తొమ్మిదిన్నర అయ్యేటప్పటికల్లా తలనొప్పి అమాంతంగా వచ్చేసింది. టీ లేకపోవడం మూలాన పడుకుని వున్నాను- ఇంతలోకే శంకరం వగైరావాళ్ళు వచ్చేరు సంసారం సినిమా చూసి. అవ్వేళే రిలీజు. గ్రాండుగా మిలిటరీబ్యాండు పెట్టించి ఎడ్వర్టయిజు చేయించారు. శంకరం లేపాడు నన్ను "నాగేశ్వరావు యింక హైను అయిపోతాడు లక్ష్మిరాజ్యంకూడా ఫరపెక్షన్కి వచ్చేసింది అన్నాడు శంకరం;"అసలు ప్రసాదులోవుందిరా అబ్బాయి అంతా" అన్నాడు గోపాలం; నాకూడా సినిమాకి పోవాలనిపించింది అయితే డబ్బుమరి?

మర్నాడుసాయంత్రం మనియార్డరు వచ్చింది; ఎనభై పంపమంటే అరవై పంపి యీ నెల సర్దుకో అన్నారు; భలే కోపంవచ్చిందినాకు అందరికీ కొంచెం కొంచెం తగ్గించియిచ్చి ఖర్చుకోసం పది మిగిల్చాను-

మూడుగంటలప్పుడు శంకరం అన్నాడు"మనీ వచ్చింది కాబోలు టీపార్టి ఎప్పుడు బ్రదర్"- సరేలే చూద్దాంఅన్నా; బయలుదేరాం"ఎక్కడికి రోయి పోతున్నారు రూమ్మేట్సు?" అన్నాడు ప్రక్కరూమ్లోని సుందర్రావ్; "ఆఁ ఏమిలేదు మనాడికి మనియార్డర్ వచ్చింది టీపార్టీ చేస్తున్నాడు" అన్నాడు శంకరం, "నన్ను పిలవకుండానే"అంటూ తయారయ్యాడు, మా వెంట సుందర్రావ్; ముగ్గురం వెళ్లాం; బిల్లు రూపాయి ముప్పావలా అయింది ఇచ్చేసి బయటకి వచ్చాను.

"సిజరుపేకట్ యివ్వోయి" అన్నాడు శంకరం సిగరెట్లు కొట్టుఅతనితో. తీసుకుని వెలిగించాం.

"డబ్బు సార్" అన్నాడు,

"ఓరేయి. నారాయణ! సిగరెట్సుకి డబ్బు ఇచ్చేయి" అన్నాడు శంకరంనాతో- అయిదణాలకాని పన్నులోసహా యిచ్చేకాను మర్యాదగా-

హాస్కు మొదలుపెట్టారు- సాధనావారి సంసారం మోతగావుందట- నాకు అగలేదుమరి "నేనువెళ్ళాలి యివ్వాళ" అన్నాను- శంకరం కూడా వస్తానన్నాడు- సుందర్రావ్కూడా మళ్ళీ చూడాలి అన్నాడు-

భోంచేసి వీళ్ళని తప్పించుకోవాలని డైరక్టుగా థియేటరుకే వెళ్లిపోయాను. వాళ్లిద్దరూ అక్కడ కొశారు నాకోసరం. అంతా లోపలికి పోతున్నారు. వీళ్లుమాత్రం చేతులు జేబులలోనికి పోనివ్వకుండా "లేలంగిని గురించి క్రిటిసైజు చేస్తున్నారు. గోడమీదవున్న నాగేశ్వరావు బుష్కోటుతో నన్ను ఆహ్వానిస్తున్నాడు. నేనే తీసుక వచ్చాను రష్గావుందని మూడు బాల్కనీ టికట్లు. జనంతో కుదుంటున్నాను- పస్టుక్లాసులోకూడా వేరగేటులేదు- ఆ రష్లో నాపైలట్ పెన్ ఆరేళ్ళసర్వీసు వుందిదానికి- ఎవరో కొట్టేశారు. ఎన్.టి. రామారావు మంగళసూత్రం అమ్మి డ్రాయరులో పెట్టిన డబ్బు కొస్తా బాలసరస్వతి కొట్టేసింది.

మూడు డ్రాక్సు— రూపాయి బేడ— సిజర్సు పేకటు— అయిదణాలు. అన్నిటికీ నేనే. సినిమా అయిపోయింది. నాదగ్గరడబ్బుకూడా అయిపోవచ్చింది. దారిలో టీ తాగాం- శంకరం డబ్బులు యిచ్చాడు- నాకుమాత్రం ఏడురూపాయిలు అయిపోయినయ్- ఇంకో చాలికి దబ్బివ్వాలా. మళ్ళీడబ్బువచ్చేదాకా మూడు రూపాయిలే శరణ్యం. బ్లాన్కట్ కప్పుకున్నా- సంసారంలో రామారావు గుర్చొచ్చాడు- కొడుకు తెచ్చిన డ్రాయరులో అన్నంతింటున్నాడు చెట్టుకిందకూర్చొ